క్లుప్తంగా

ఇంటింటి సర్వే పరిశీలన



ధర్పల్లి: మండల కేంద్రంలో కొనసాగుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రక్రియను ఎంపీడీవో బాలకృష్ణ శుక్రవారం పరిశీలించారు. సర్వేలో తప్పిదాలకు తావు లేకుండా చూడాలని, ప్రజల్లో అపోహలకు తావివ్వొద్దని సిబ్బందికి ఎంపీడీవో ఎన్యుమరేటర్లకు సూచించారు.

పుస్తకపఠనంతో మానసిక ప్రశాంతత



నిజామాబాద్ రూరల్/నిజామాబాద్ అర్బన్: పుస్తక పఠనంతో మానసిక ప్రశాంతత లభిస్తుందని ప్రముఖ ఆధ్యాత్మికవేత్త చిరంజీవులు అన్నారు. 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం నగరంలోని చంద్రశేఖర్‌కాలనీ పుస్తక ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించగా ముఖ్యఅతిథిగా చిరంజీవులు హాజరై ప్రారంభించారు. పుస్తక పఠనంతో క్రమశిక్షణ, తెలివి, బుద్ధి, జ్ఞానం కలుగుతుందన్నారు. కార్యక్రమంలో సహాయ గ్రంథ పాలకులు పట్టెం మధు, సిబ్బంది స్వామి, గంగారాం, పాఠకులు పాల్గొన్నారు.

క్రీడా దుస్తుల వితరణ



సిరికొండ: మండలంలోని రావుట్ల జెడ్పీహెచ్ఎస్ పాఠశాలకు చెందిన విద్యార్థులకు 60 వేల విలువైన క్రీడా దుస్తులను వితరణ చేశారు. కరీంనగర్‌లోని దోస్త్ ఫెస్ట్ గ్రూప్‌నకు చెందిన చొప్పదండి శ్రీనివాస్, ఆయన మిత్రులు కాపర్తి చంద్రశేఖర్, నలమాచు విజయ్, కటుకోజ్వల రాజేశ్(యూఎస్ఏ), సోరుపాక దీపక్‌చందర్, బుక్క స్వరూపారాణి 125 మంది విద్యార్థులకు టీ షర్ట్స్, ప్యాంట్లు అందజేశారు. పాఠశాలలో శుక్రవారం ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో వాటిని అందజేశారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ తోట వాణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రేమ్‌లాల్‌కు అవార్డు



నిజామాబాద్ రూరల్: ప్రతిష్టాత్మకమైన సర్వేపల్లి రాధాకృష్ణన్‌ను అవార్డు జిల్లా కేంద్రానికి చెందిన ప్రముఖ రచయిత, కవి ప్రేమ్ లాల్ పోస్టు ద్వారా శుక్రవారం అందుకున్నారు. గతనెలలో విజయవాడకు చెందిన ప్రముఖ అర్పిత సంస్థ ప్రేమ్‌లాల్‌కు అవార్డు ప్రకటించి పోస్టుద్వారా పంపింది. తనకు అవార్డు రావడం సంతోషంగా ఉందని ఆయన పేర్కొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక



నిజామాబాద్ నాగారం: నగరంలోని గాజుల్‌పేట్ రాంమందిర్ 13వ తర్ప పద్మశాలీ సంఘం అధ్యక్షుడిగా ఎనగందుల సుభాష్ ఎన్నికయ్యారు. శుక్రవారం నిర్వహించిన ఎన్నికల్లో అధ్యక్షుడిగా ఎనగందుల సుభాష్, ప్రధాన కార్యదర్శిగా ఎనగందుల మోహన్, కోశాధికారిగా అచ్చుగట్ల నారాయణ, ఉపాధ్యక్షులుగా శ్రీరాం బాలకృష్ణ, బాలె శ్రీనివాస్‌ను సభ్యులు ఎన్నుకున్నారు. సంయుక్త కార్యదర్శులుగా ఎనగందుల గంగాధర్, గోస్కె దత్తాద్రి, పట్టణ ఈసీగా మార రండరి, కార్యవర్గ సభ్యులుగా గోస్కె తులసి, తుమ్మ సత్యనారాయణ, దేవసాని సుదర్శన్, ఎనగందుల గంగాధర్ ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా గోస్కె శంకర్ వ్యవహరించారు.

ప్రతి ఒక్కరి సహకారంతో బాలోత్సవం విజయవంతం

మోపాల్: ఈనెల 12, 13 తేదీల్లో ప్రెసిడెన్సీ పాఠశాలలో నిర్వహించిన బాలోత్సవం, చదువుల పండుగ ప్రతి ఒక్కరి సహకారంతో విజయవంతమైందని, సహకరించిన ప్రతి ఒక్కరికీ స్టీరింగ్ కమిటీ సభ్యుడు నర్రా రామారావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జేవీవీ, ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్, మల్లు స్వరాజ్యం ట్రస్ట్ సంయుక్తంగా కార్యక్రమాన్ని నిర్వహించిన విషయం తెలిసిందే. ప్రతిఒక్కరూ, కమిటీ సభ్యులు అంకితభావంతో సమష్టిగా పని చేయడంతోనే విజయవంతమైందని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం రాష్ట్రవ్యాప్తంగా బాలోత్సవాన్ని నిర్వహించాలని కోరి నిర్వాహకులను మరింత ప్రోత్సహించారని ప్రకటనలో పేర్కొన్నారు.



నీలకంఠేశ్వరాలయ కోనేరు వద్ద యువతుల పూజలు..



ధ్వజస్తంభం వద్ద దీపారాధన



శంభుని గుడిలో జ్వాలాతోరణం



నీలకంఠేశ్వరాలయంలో స్వస్తిక్ ఆకారంలో దీపారాధన

భక్తిశ్రద్ధలతో కార్తీక పౌర్ణమి



నీలకంఠేశ్వరాలయం ఆవరణలో దీపాలు వెలిగిస్తున్న భక్తులు

నిజామాబాద్ రూరల్/సిరికొండ/డిచ్‌పల్లి: కార్తీక పౌర్ణమిని భక్తులు శుక్రవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే ఆలయాలు కిటకిటలాడాయి. తులసీవివాహం, సత్యనారాయణ వ్రతాలు ఆచరించారు. మహిళలు ఉసిరి చెట్ల వద్ద ప్రత్యేకంగా దీపాలు వెలిగించి ఆలయాల్లో బ్రాహ్మణులకు దీపదానం చేశారు. నగరంలోని నీలకంఠేశ్వరాలయం, శంభులింగేశ్వరాలయల్లో దీపోత్సవాన్ని నిర్వహించారు. శివుడికి బిల్వపత్ర అర్చనలు, అభిషేకాలు చేశారు. తేనెసాయిబాబా ఆలయం, లలితాదేవి ఆశ్రమాలయం ఉమామహేశ్వరాలయం, ఓంకారాలయం, కోటగల్లీ మార్కండేయ ఆలయం తదితర ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సత్యనారాయణస్వామి ఆలయంలో బాలశ్రీనివాసస్వామి ఆధ్వర్యంలో సత్యనారాయణస్వామి వ్రతాన్ని ఆచరించారు.

అయా మండలాల్లో..

మండల కేంద్రాలతోపాటు గ్రామాల్లోని ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సిరికొండలోని లొంక రామలింగేశ్వరస్వామి, పెద్ద హనుమాన్ ఆలయాల్లో మహిళలు దీపాలు వెలిగించారు. డిచ్‌పల్లి మండల కేంద్రంలోని కాశీవిశ్వనాథ ఆలయంలో కార్తీక దీపోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. నిజామాబాద్ నగరంలోని బొడ్డెమ్మ చెరువు వద్ద ఉన్న (ఖిల్లారఘునాథ) మహాగణపతి ఆలయంలో స్వామివారికి అభిషేకం, అర్చనలు, లక్ష్మీగణపతి హోమం నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో అలయ చైర్మన్ చిలుముల భూషణ్ చారి, అర్చకులు నాగశరత్‌శర్మ, సంజీవ్‌రావు, ఆలయ సభ్యులు రవిచారి మురళి, రవేందర్, శ్రవణ్, నాగరాజు, శ్రీనివాస్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



మహాగణపతి ఆలయంలో భక్తుల పూజలు..

అడిషనల్ కలెక్టర్ ప్రత్యేక పూజలు



జెండాబాలాజీ ఆలయంలో పూజలు చేస్తున్న అడిషనల్ కలెక్టర్ కిరణ్‌కుమార్

నిజామాబాద్ రూరల్: నగరంలోని జెండా బాలాజీ ఆలయంలో అడిషనల్ కలెక్టర్ కిరణ్‌కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పండితులు ఆయనకు ఆశీర్వచనాలు అందజేశారు. భక్తులు సత్యనారాయణస్వామి వ్రతాలు ఆచరించారు. భక్తులకు అన్నదానం చేశారు.



సిరికొండలోని పెద్ద హనుమాన్ మందిరంలో..



డిచ్‌పల్లిలోని కాశీవిశ్వనాథ ఆలయంలో..



నగరంలోని సత్యనారాయణ స్వామి ఆలయంలో..



మహాగణపతి ఆలయంలో భక్తులకు అన్నదానం





నీలకంఠేశ్వరాలయంలో మొక్కుతున్న యువతులు.. కోటివత్తులతో దీపారాధన



స్వామివారికి అలంకరణ..



ఉసిరి చెట్టు వద్ద దీపాలు వెలిగిస్తున్న భక్తులు











నగరంలోని నీలకంఠేశ్వరాలయంలో దీపాలు వెలిగిస్తున్న భక్తులు

నూతన భవన నిర్మాణం అభినందనీయం



పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి

నిజామాబాద్‌అర్బన్: నగరంలో కొనసాగుతున్న బాపూజీ వాచనాలయ నూతన భవన నిర్మాణ పనులను మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వాచనాలయ కమిటీని అభినందించారు. నూతన భవన నిర్మాణం కోసం జిల్లాలోని నాయకులంతా కృషి చేస్తున్నారని, తన వంతుగా సైతం రూ.10లక్షలు అందజేస్తానని అన్నారు. భవిష్యత్తులో కూడా అందరికీ ఉపయోగపడేలా భవన నిర్మాణం చేయాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా బాపూజీ వాచనాలయ కమిటీ సభ్యులు ఆయనను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, వాచనాలయ కమిటీ చైర్మన్ భక్తవత్సలం, ప్రధాన కార్యదర్శి బాలకృష్ణ, కోశాధికారి గంగాధర్‌రావు, కార్యవర్గ సభ్యులు లక్ష్మీనారాయణ, మీసాల సుధాకర్‌రావు, భోగ అశోక్, మహిపాల్‌రెడ్డి, లక్కంరెడ్డి, ప్రతాప్ రుద్ర, దిలీప్ పవార్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గిరిజన గౌరవ దినోత్సవం



ఏకలవ్య రెసిడెన్షియల్‌లో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ అంకిత్



డిచ్‌పల్లి మోడల్ స్కూల్‌లో..

ఇందల్వాయి: గిరిజనుల ఆరాధ్య దైవం, స్వతంత్ర సమరయోధుడు బిర్సా ముండా 150వ జయంతిని ఇందల్వాయి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్, డిచ్‌పల్లి మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాంస్కృతి కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఏకలవ్య పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అదనపు కలెక్టర్ అంకిత్ కుమార్, జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ అధికారి నాగారావు, ఆర్‌సీవో గంగారాం నాయక్ హాజరై బిర్సా ముండా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిర్సా ముండా ఆశయాలు, పోరాట పటిమ నేటితరం యువతకు ఆదర్శనీయమని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ పథకాలను గిరిజనులు సద్వినియోగం చేసుకొని అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని అన్నారు. కార్యక్రమంలో ఐడీసీఎంఎస్ చైర్మన్ తారాచంద్ నాయక్, జిల్లా మలేరియా అధికారి తుకారాం రాథోడ్, పాఠశాల ప్రిన్సిపాల్ రమేశ్, తహసీల్దార్ రమేశ్, ఎంపీడీవో లక్ష్మారెడ్డి, ఎంఈవో రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

డిచ్‌పల్లి మోడల్ స్కూల్‌లో మేరా యువ భారత్, నెహ్రూయువ కేంద్రం ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించగా జిల్లా యువజన అధికారిణి శైలి బెల్లాల్, స్కూల్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

26న దేశవ్యాప్త నిరసన



డిచ్‌పల్లి: కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 26న దేశవ్యాప్తంగా నిర్వహించే నిరసన ప్రదర్శనలో రైతులు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రైతు, కార్మిక వ్యతిరేక విధానాలు అనుసరిస్తోందని విమర్శించారు.వ్యవసాయ మద్దతు ధరల గ్యారంటీ చట్టాన్ని పార్లమెంట్‌లో తీసుకవస్తామని, విద్యుత్ సవరణ బిల్లులను ఉపసంహరిస్తామని, రైతులపై మోపిన కేసులను ఎత్తివేస్తామని తదితర హామీలను నెరవేర్చడంలో మోదీ ప్రభుత్వం విఫలమైందన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 44చట్టాలను కుదించి వారి హక్కులను కాలరాస్తు న్నారని అన్నారు. రైతు, కార్మిక వ్యతిరేక విధానాల ను నిరసిస్తూ ఈ నెల 26 న నిరసన ర్యాలీలు నిర్వహిస్తామన్నారు. గంగాధర్, దాస్, బుచ్చన్న, గంగాధర్ పాల్గొన్నారు.

ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలి



మాట్లాడుతున్న పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్

నిజామాబాద్‌అర్బన్: ప్రతి విద్యార్థి ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ అన్నారు. పీడీఎస్‌యూ విద్యార్థి అమరవీరుల సంస్మరణ సభను నగరంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేశ్వర్ మాట్లాడుతూ.. పీడీఎస్‌యూ విద్యార్థి సంఘం శాస్త్రీయ విద్యావిధానం కోసం, దోపిడీ లేని సమాజం కోసం, విద్యారంగ సమస్యల పరిష్కారానికి పోరాడుతూ అనేకమంది విద్యార్థి రత్నాలు అమరులయ్యారని అన్నారు, పీడీఎస్‌యూ అంటేనే త్యాగాల చరిత్ర అని, వారి పోరాట స్ఫూర్తితో విద్యారంగ సమస్యలపై పోరాడాలని, ప్రతి విద్యార్థి ప్రశ్నించేతత్వాన్ని అలవర్చుకోవాలన్నారు. నిజామాబాద్ నగరంలో ఇంజినీరింగ్ కళాశాల, ఉమెన్స్ డిగ్రీ కళాశాల, ఇండోర్ స్టేడియం నిర్మించాలని అమరవీరుల స్ఫూర్తితో పోరాడాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు భరత్, నితిన్, జై, రాజు పాల్గొన్నారు.

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	200
		లైవ్	140
స్కిన్‌లెస్	240	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	76,900	వెండి(కిలో)	93,700
22 క్యారెట్స్	71,132		

- నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	20	30	గాజరుగడ్డ	50	80
బెండకాయ	40	60	పచ్చిమిర్చి	40	60
బీరకాయ	40	60	దోసకాయ	30	50
దొండకాయ	40	80	ఆలుగడ్డ	35	60
జిర్నిసుకాయ	50	80	గోబిగడ్డ	30	60
కాకరకాయ	40	80	గోబిపువ్వు	50	90
వంకాయ	50	75	బీట్‌రూట్	50	90
పాలకూర	30	50	కరివేపాకు	40	70
మెంతికూర	60	80	చామగడ్డ	40	70
కొత్తిమీర	50	80	గోరుచిక్కుడు	40	60
పుదీనా	50	80	చిక్కుడుకాయ	40	60
క్యాప్సికం	60	90			

- సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	మట్కా (తెలుగు)-10.25.4.35.10.40 లక్కీ భాస్కర్(తెలుగు)-1.40.7.35
స్క్రీన్-3	అమరన్(తెలుగు)-1.25 7.25

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	కంగువ 3డీ (తెలుగు)-9.30.12.50.4.10.7.30.10.50
స్క్రీన్-2	మట్కా(తెలుగు)-12.10.3.35.7.00.10.25
స్క్రీన్-3	అమరన్(తెలుగు)- 9.50 సింగం అగైన్ (హిందీ)-1.20 లక్కీ భాస్కర్ -4.30.7.45.11.00
స్క్రీన్ -4	భూల్ భులయ్యా (హిందీ)=12.35 క(తెలుగు)-4.00 అమరన్(తెలుగు)-7.15 10.45
లలితామహల్	దేవర పార్ట్-1 (తెలుగు)
దేవి	మట్కా (తెలుగు)
నటరాజ్	అమరన్ (తెలుగు)
విజయ్	కంగువ 3డీ (తెలుగు)